క్లుప్తంగా

అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మల్యాల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కొమ్ముల సుదర్శన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, మల్యాల సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాశ్‌రెడ్డి, సంత శ్రీధర్‌రెడ్డి తదితరులకు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సత్యంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, రాజిరెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

మల్యాల: ఎమర్జెన్సీ పారా మెడికల్స్‌ను నియమించాలని కోరుతూ మంత్రి హరీశ్‌రావుకు ఎమర్జెన్సీ పారా మెడికల్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఏపీలో పారా మెడికల్ రిక్రూట్‌మెంట్ పూర్తిచేశారని, నోటిఫికేషన్ జారీచేసి, నియామకాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

మహిళల భద్రతే లక్ష్యం

జగిత్యాలక్రైం: మహిళల రక్షణ కల్పించడమే లక్ష్యంగా షీటీం పనిచేస్తున్నట్లు షీటీం, ఏహెచ్‌టీయూ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. ధరూర్ క్యాంప్‌లోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై జరిగే నేరాలపై బాధితులు పోలీసులను సంప్రదించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే షీటీంకు సంప్రదించాలన్నారు. ఏఎస్సై అలీబేగ్, మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, మంజూ పాల్గొన్నారు.

దుకాణాలకు వేలం

మల్లాపూర్ : మండలంలోని వేంపల్లి-వెంకట్రావ్‌పేట(వీవీరావుపేట) శ్రీ గంగాగౌరీశ్వర స్వామి ఆలయం వద్ద దుకాణా(షాపు)ల నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ముద్దం విక్రమ్ తెలిపారు. అక్టోబర్ 1 – 2023 నుంచి సెప్టెంబర్ 30– 2024 వరకు దుకాణాల నిర్వహణకు వేలం నిర్వహించామన్నారు. కొబ్బరి కాయలు, పూజసామగ్రి దుకాణానికి రూ.51వేలు, లడ్డూ, పులిహోర దుకాణానికి రూ.65 వేలు, శీతల పానీయాలకు రూ.40వేలు, ఐస్‌క్రీం దుకాణానికి రూ.83 వేలతో మొత్తం దేవాదాయశాఖకు రూ.2లక్షల 39వేల ఆదాయం సమకూరిందన్నారు. దేవాదాయశాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకుడు ఆర్.రవికిషన్, సర్పంచ్‌లు మమత, సరోజన, ఎంపీటీసీలు సుజాత, భూమి, శ్రీ గంగాగౌరీశ్వర ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తల్లి జ్ఞాపకార్థం బస్‌షెల్టర్ నిర్మాణం

వెల్గటూర్: మండలంలోని కుమ్మరిపల్లికి చెందిన బీఎస్‌ఎఫ్ జవాన్ జక్కుల సుభాశ్ తన తల్లి జ్ఞాపకార్థం గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మించాడు. ఎనిమిదేళ్ల క్రితం తల్లి జక్కుల మల్లవ్వ మృతిచెందగా తల్లి జ్ఞాపకార్థంగా రూ.లక్షతో గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి బస్‌షెల్టర్ నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం తన తల్లి వర్ధంతి సందర్భంగా సుభాష్ తన అక్కా,చెల్లెల్లతో కలిసి బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్, ఉప సర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, కుమ్మరిపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రాయికల్/వెల్గటూర్/ మల్యాల/ సారంగాపూర్ : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాయికల్, మల్యాల, సారంగాపూర్, వెల్గటూర్ మండలాల్లో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. పలువురు నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

బుగ్గారం: మండల ప్రెస్‌క్లబ్(టీయూడబ్ల్యూజే-ఐజేయూ అనుబంధం) నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వొజ్జల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా మసర్తి జీవన్, ఉపాధ్యక్షుడిగా బుక్క ప్రవీణ్, ప్రధాన సలహాదారుగా ఆర్తి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా చిలుముల రాజేందర్, మొగిలి సుధన్ ఎన్నికయ్యారు.



కథలాపూర్ : భూషణరావుపేటలో గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న యువకులు





జగిత్యాల టౌన్ : వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులు

కొలువుదీరిన గణనాథులు

జగిత్యాల టౌన్/ జగిత్యాల రూరల్/కథలాపూర్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/ పెగడపల్లి/రాయికల్/మల్లాపూర్/ కోరుట్లరూరల్/ సారంగపూర్/రాయికల్/ ఇబ్రహీంపట్నం/మల్యాల: జగిత్యాల, కోరుట్ల ధర్మపురి నియోజవకర్గాల్లో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డప్పుచప్పుళ్లు, మేళతాళాలు, కేరింతల మధ్య గణనాథుల విగ్రహాలను మండపాలకు తరలించారు. పలు వీధులను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. వివిధ రూపాల్లో గణనాథులు కొలువుదీరడంతో సందర్శకులతో మండపాలు సందడిగా మారాయి. వినాయకుల వద్ద పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో మట్టి వినాయకులను ప్రతిష్ఠించారు. జగిత్యాలకు చెందిన సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ గుండు పిన్నుపై ఇమిడిన లంబోదరుడి రూపాన్ని అలంకరించారు. మెట్‌పల్లి మండలం వేంపేటలో సీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కర్షక-కార్మిక వినాయకుడు ఆకట్టుకుంటున్నాడు.



రాయికల్ : శ్రీరాముడి ఆకారంలో గణనాథుడు



మెట్‌పల్లిరూరల్ : వేంపేటలో కర్షక - కార్మిక రూపంలో గణనాథుడు



పెగడపల్లి : వినాయకుడి పూజల్లో పాల్గొన్న భక్తులు



జగిత్యాలటౌన్ : మండపాలకు తరలుతున్న గణనాథులు



పెగడపల్లిలో..



జగిత్యాల్లో..



ఇబ్రహీంపట్నంలో కొలువుదీరిన వినాయకుడు



మెట్‌పల్లి: వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



సారంగాపూర్ : బీర్‌పూర్‌లో కొలువుదీరిన వినాయకుడు



సారంగాపూర్ : దుబ్బ రాజన్న ఆలయంలో..



మల్లాపూర్ : వెంకట్రావ్‌పేటలో అన్నదానం

నేడు మంత్రి పర్యటన

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మంత్రి ఈశ్వర్ పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి తెలిపారు. ల్యాగలమర్రి, దీకొండ, నంచర్ల గ్రామాల్లో ప్రజాశ్వీరాద యాత్ర, అనంతరం మద్దులపల్లి, పెగడపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేత



మెట్‌పల్లి: బీఆర్‌ఎస్ నుంచి ఇటీవల బీజేపీలో చేరిన మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి సోమవారం మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను శామీర్‌పేట లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు.

వీల్‌చైర్ అందజేత

కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ దర్శనానికి వచ్చే వికలాంగ భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్‌కు చెందిన బైలి మధు తన కూమారుడు రిషి జన్మదినం సందర్భంగా మంగళవారం వీల్‌చైర్‌ను విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్‌కు వీల్‌చైర్‌ను అందజేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, కోరుతూ మంగళవారం మండలకేంద్రంలో స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ లత, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మానస ఎక్సలెన్స్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విశ్వతేజ నేషనల్ లెవల్ టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా నేషనల్ అవార్డుకు ఎంపికయ్యాడు. నేషనల్ లెవల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచాడు. రూ.5 వేల నగదుతో పాటు, అవార్డు అందజేసి ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. విద్యార్థి ఎంపికపై పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు, శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు అభినందించారు.

అన్నిరంగాల్లో మండల అభివృద్ధి

• కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల రూరల్: మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన జరిగింది. పలువురు సర్పంచులు గ్రామాల్లో విద్యుత్, తాగునీటితోపాటు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అధికారులను ఆదేశించారు. వర్షాలకు దె బ్బతిన్న రోడ్లకు మరమ్మతు చేపడతామని, కోరుట్లలో ఐటీ సెంటర్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రా నున్న ఎన్నికల్లో తన కుమారుడు బరిలో ఉన్నా అందుబాటులోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానన్నారు.

సర్పంచ్, ఎంఈవోలకు సన్మానం..

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీగా అవార్డు పొందిన గుంలాపూర్ సర్పంచ్ యాదగిరి అమ్మాయి, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు పొందిన గంగుల నరేశంను ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, మండల సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా రైబాస అధ్యక్షుడు చీటి వెంకట్రావు, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ స్వరూపారాణి, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు రాజేశ్, తహసీల్దార్ కిషన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు రాధ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు మాదురి, సింగిల్‌విండోల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే..

మెట్‌పల్లి: పేదల ఆకలి తీర్చేందుకే అన్నపూర్ణ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.5కే భోజనం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, ప లువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం



కథలాపూర్‌లో కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు

కథలాపూర్: చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తంచేస్తూ మండలకేంద్రంలో ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి మహిళా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎంపీటీసీ దొప్పల హైమావతి, మార్కెట్ డైరెక్టర్ సబ్బని గంగు, స్వప్న, గోదావరి, మహిళలు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో..

జగిత్యాలరూరల్: నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ద్వారానే మహిళ బిల్లు ఆమోదం పొందిందని మండలంలోని లక్ష్మీపూర్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మారు సత్తమ్మ, నాగుల విజయ, లత పాల్గొన్నారు.

కవితను కలిసిన ప్రజాప్రతినిధులు

రాయికల్: మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడం పట్ల మంగళవారం జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, కొడిమ్యాల జెడ్పీటీసీ ప్రశాంతి, వెల్గటూర్ జెడ్పీటీసీ సుధారాణి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మండల సమావేశం బహిష్కరణ

జగిత్యాలరూరల్: జగిత్యాల మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఇన్‌చార్జి ఎంపీపీ ములాసపు లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. సభ్యులు హాజరైనా అన్నిశాఖల అధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహంతో సమావేశం బహిష్కరించారు. గతంలోనే మండల సమావేశానికి అధికారులు హాజరుకావడం లేదని కలెక్టర్‌కు నివేది క ఇచ్చామని, అయినా అధికారుల్లో మార్పు రా వడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు లేకుండా సమావేశం నిర్వహిస్తే తమ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో శైలజరాణి, తదితరులు ఉన్నారు.

నిరుపేదల సంక్షేమానికి కృషి



సారంగాపూర్ : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సంజయ్

• జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: ప్రజల గుండెల్లో గులాబీ జెండా ఉందని, నిరుపేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గుల్లపేట గ్రామానికి చెందిన 15 మంది విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు భీమన్న, లక్ష్మీనారాయణ, చంద్రమౌళితో పాటు, పలువురు యువకులు బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించాలనే లక్ష్యంతో కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల తిరుపతి, ఎంపీటీసీ సురేందర్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

పేదలకు వైద్యం అందించేందుకే..

నిరుపేదలకు వైద్య సేవలందించేందుకు ప్రతి పల్లెలో ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని తాటిపల్లిలో పల్లె దవాఖాన ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు సీఎం కేసీఆర్ బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు, వారికి ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ న్యాడం రత్నమాల, నాయకులు ఆంజనేయులు, సురేశ్, మహేశ్, నారాయణ, అబ్దుల్లా, అబీ, శ్రీనివాస్, నర్సక్క, అక్షయ్ పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ : పల్లె దవాఖాన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి

సారంగాపూర్: బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని నాగునూర్, లచ్చక్కపేట గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసుగంటి వెంకటరమణారావు, బొడ్డుపల్లి గంగాధర్, ఆకుల తిరుపతి, పసుల దేవయ్య, అనంతుల గంగారెడ్డి, దామోదర్ రావు, హబీబ్ జిలానీ, మల్లయ్య, ఫక్రుద్దీన్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

జగిత్యాల: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాలలోని భాగ్యరాజ్ ఫంక్షన్‌హాల్‌లో సాంఘిక సంక్షేమ శాఖ, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు సంబంధించిన నాటక ప్రదర్శన ప్రారంభించారు.

సంక్షిప్త వార్తలు

మొక్కలు నాటిన సింగిల్ విండో చైర్మన్

జగిత్యాలరూరల్: మండలంలోని మోరపల్లిలో గీత కార్మికుల కోసం ప్రభుత్వ స్థలంలో సింగిల్‌విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లె సత్తమ్మ, ఉపసర్పంచ్ రాంమోహన్, గౌడ సంఘం అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

సోమేశ్వర కొండపై భక్తుల సందడి

మల్లాపూర్(కోరుట్ల): స్థానిక శ్రీసోమేశ్వర కొండపై సోమవారం భక్తుల సందడి నెలకొంది. శ్రీకనక సోమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు బల్యపెల్లి ప్రభాకర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రమదానం

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను విద్యార్థులు, ఉపన్యాసకులు తొలగించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకయ్య, ఉపన్యాసకులు రాజేందర్, మనోజ్, మధుబాబు, గట్టయ్య, అంజయ్య, గణేశ్ తదితరులున్నారు.

కరపత్రాల పంపిణీ

మెట్‌పల్లి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలతో పేదలకు మేలు జరుగుతోందని ఆ పార్టీ నాయకుడు కొమిరెడ్డి కరం పేర్కొన్నారు. స్కీంలను ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జాతీయ రహదారికి ఇరువైపులా వ్యాపారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు యామ రాజయ్య, సురభి అశోక్, చిదుగు కృష్ణ తదితరులున్నారు.

క్షీరాభిషేకం

జగిత్యాలటౌన్: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినేట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారత్ సురక్షా సమితి సభ్యులు జగిత్యాల తహసీల్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మల్లాపూర్ : మండలంలోని వేంపల్లిలో బొల్లవేణి లింగమ్మ (36) మృతిచెందగా సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, వార్డుసభ్యులు దివ్య, గంగాధర్, నాయకులు బిట్ల నరేశ్, గుగ్లావత్ రాజేందర్‌లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామపంచాయతీ నిధుల్లోంచి దహన సంస్కారాలకు రూ.10వేలు ఆర్థికసాయంగా అందించారు.

క్రీడాపోటీల్లో ప్రతిభ

వెల్గటూర్: ఎస్జీఎఫ్ జిల్లాస్థాయి పోటీల్లో వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈనెల 14, 15 తేదీల్లో వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్ నిర్వహించిన పోటీల్లో 45 మంది ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విదార్థులను మండల విద్యాధికారి భూమయ్య అభినందించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజమల్లయ్య, ఇన్‌చార్జి హెచ్‌ఎం కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

కథలాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో మట్టి గణపతి ప్రతిమలను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సోమవారం పంపిణీ చేశారు. మండలానికి 200 మట్టి గణపతి ప్రతిమలను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ పంపించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచ్ గంగప్రసాద్, గుండారపు గంగాధర్, నాగేశ్వర్‌రావు, రాజేశ్, దశాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, జై గణేశా భక్త సమితి మండల అధ్యక్షుడు గణపతి విష్ణువర్ధన్ రాజ్, బీజేపీ సీనియర్ నాయకులు పెనుకుల అశోక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంతో పాటు రత్నాపూర్, చిట్టాపూర్, సాతారం, వెంకట్రావ్‌పేటలో లయన్స్‌క్లబ్, జై గణేశా భక్త సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.